**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 12.10.2024** **సమయం 07:05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. దేశవ్యాప్తంగా ఈరోజు విజయదశమి పండుగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
2. ఈరోజు 68వ ధమ్మచక్ర పరివర్తనం దినోత్సవం సందర్భంగా దేశ, విదేశాల్లోని వేలాదిమంది ప్రజలు నాగ్ పూర్ లోని దీక్షా భూమికి చేరుకుంటున్నారు.
3. జమ్మూ కాశ్మీర్ లో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా రాష్ట్రగవర్నర్ కు విజ్ఞప్తి చేశారు.
4. భారత్- యూరప్ మధ్య వాణిజ్యం పరస్పర అవగాహన సహకారంతో మెండుగా వృద్ధి చెందగలదని కేంద్రవాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

**DUSSEHRA:** దేశవ్యాప్తంగా ఈరోజు విజయదశమి పండుగను జరుపుకుంటున్నారు. శ్రీరామచంద్రుడు రావణాసురుడిని సంహరించినందుకు గుర్తుగా చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈరోజుతో నవరాత్రి ఉత్సవాలు ముగుస్తున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్యాయంపై న్యాయం సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగ జరుపుకుంటున్నారని అన్నారు. ఈ పండుగతో ఆత్మగౌరవం, విధినిర్వహణ, సత్ప్రవర్తన, వినమ్రత, న్యాయం కోసం ధైర్యసాహసాల ప్రదర్శన వంటి గుణాలు ముడి పడి ఉన్నాయని రాష్ట్రపతి ఒక సందేశంలో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఇలా ఉండగా నాగ్ పూర్ లో ఈ ఉదయం జరిగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవాల్లో ఇస్రో మాజీ చైర్మన్ కే. రాధాకృష్ణన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. RSS అధిపతి డాక్టర్ మోహన్ భగవత్ వార్షికోత్సవంలో ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ మంత్ర నితిన్ గడ్కరీ, తదితర ప్రముఖులు పాల్గొంటారు. **NSD**

**PM EAST ASIA SUMMIT**: భారత్, లావో పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ దేశాల మధ్య నిన్న 6 అవగాహన పత్రాలపై సంతకాలు జరిగాయి . రక్షణ సహకారం , దృశ్య, శ్రవణ మాధ్యమాలు , వారసత్వ పరిరక్షణ రంగంలో ఈ ఒప్పందాలు, ఆహార పోషక భద్రత పెంచేందుకు ఒక మిలియన్ అమెరికా డాలర్ల ఆర్థిక సహాయం ఇవ్వాలని భారత్ నిర్ణయించింది . భారత యునైటెడ్ నేషన్స్ అభివృద్ధి భాగస్వామ్యం కింద ఈ సహాయాన్ని అందిస్తారు. వియంటియాన్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ లావో ప్రధానమంత్రి సిఫాన్ డన్ సమావేశంలో ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. లావుస్ పర్యటనలో తన రెండవ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న ఆ దేశ అధ్యక్షుడి ని కూడా కలుసుకొని ఆసియాన్ శిఖరాగ్ర సదస్సును , తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. **NSD**

**DHAMMA CHAKRA DAY-NAGPUR :** ఈరోజు 68వ ధమ్మచక్ర పరివర్తనం దినోత్సవం సందర్భంగా దేశ, విదేశాల్లోని వేలాదిమంది ప్రజలు నాగ్ పూర్ లోని దీక్షా భూమికి చేరుకుంటున్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ లో విజయదశమి నాడు లక్షలాది మంది అనుచరులతో కలిసి అక్కడ బౌద్ధం స్వీకరించిన చరిత్రాత్మక సంఘటన సందర్భంగా ఈ వార్షిక కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా దీక్షా భూమి స్థూపం ప్రధాన డోమ్ ను దేదీప్యమానంగా అలంకరించారు. పంచశీల్ పతాకాలను ఎగురవేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్మారక కమిటీ ఈ సాయంత్రం ఈ ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ మధ్యాహ్నం దీక్షా భూమిని సందర్శిస్తారు. **NSD**

**J&K-GOVT FORMATION :** జమ్మూ కాశ్మీర్ లో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లా రాష్ట్ర గవర్నర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్, సీపీఎం, ఆప్, స్వతంత్ర్య అభ్యర్థుల నుంచి లేఖలను గవర్నర్ కు అందించారు. **NSD**

**RAJNATH - ARMY COMMANDERS CONFERENCE :** సైనిక చర్యల సన్నద్ధత, సామర్థ్యాలలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్న భారత ఆర్మీని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ ప్రశంసించారు. సిక్కింలోని గ్యాంగ్ టోక్ లో నిర్వహించిన రెండవ సైనిక మహాసభలో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా మాట్లాడుతూ.. రక్షణ దౌత్యం, స్వదేశీకరణ, సమాచార యుద్ధ నైపుణ్యం, రక్షణ మౌలిక సదుపాయాలు, సిబ్బంది ఆధునీకరణ మొదలైన అంశాలపై ఎల్లప్పుడూ ఇటువంటి సమావేశాల్లో చర్చించాలని అన్నారు. **NSD**

**DIGITAL AGRI CONFERENCE :** కొత్త ఢిల్లీలో నిన్న 2024 భారత డిజిటల్ వ్యవసాయ మహా సభ జరిగింది. పరివర్తనాత్మక డిజిటల్ వ్యవసాయ సాధన కోసం నిర్వహించిన ఈ మహాసభలో వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది మాట్లాడుతూ... భారత వ్యవసాయ ఆధునీకరణ కోసం సాంకేతిక పరిజ్ఞానం, సమాచార చోదక పరిష్కారాల్లో డిజిటల్ మిషన్ కు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. దేశ వ్యవసాయ స్వరూప స్వభావాలను మార్చడంలో డిజిటల్ వ్యవసాయానికి ప్రముఖ భూమిక ఉందని ఆయన స్పష్టం చేశారు. విజ్ఞాన మార్పిడిలు ప్రోత్సాహించి అత్యధునిక ఆవిష్కరణలను ప్రదర్శిస్తూ అన్ని రంగాల సహకారం పొందే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. **NSD**

**FEBI-PIYUSH GOYAL :** భారత్- యూరప్ మధ్య వాణిజ్యం పరస్పర అవగాహన సహకారంతో మెండుగా వృద్ధి చెందగలదని కేంద్రవాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కొత్త ఢిల్లీలో నిన్న ఆయన భారత్ లో యూరోపియన్ వాణిజ్య సమాఖ్యను ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రపంచం ప్రతీకార సిద్ధాంతంతో కాకుండా పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించగలదన్నారు. అడవుల నరికివేత, బొగ్గుపులుసు హద్దు సవరింపు యంత్రాంగానికి సంబంధించిన నిబంధనల వంటి యూరోపియన్ చర్యలు భారత పరిశ్రమను దెబ్బతీసాయన్నారు. యూరోపియన్ యూనియన్ తో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పంద సంప్రదింపుల గురించి మంత్రి మాట్లాడుతూ.. మహోన్నతమైన భారత ప్రజాస్వామ్యం పట్ల యూరోపియన్ దేశాలు ఆకర్షించబడ్డాయని అన్నారు. **NSD**

**DGCA-AIR INDIA :** నిన్న తిరుచ్చి- షార్జా మధ్య తిరిగే ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ విమానంలో ఏర్పడిన హైడ్రాలిక్ సమస్యపై అధ్యయనం చేయాలని విమానయాన నియంత్రణ సాధికార సంస్థ DGCA ఆదేశించింది. ఈ సమస్య ఏర్పడ్డానికి ఖచ్చితమైన కారణాన్ని ఈ దర్యాప్తులో తేల్చనున్నారు. విమాన ప్రయాణికుల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రధానమని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. విమానాల్లో అత్యున్నత భద్రత ప్రమాణాలు, సౌకర్యాలు కలిగి ఉండేలా చూడటానికి అన్ని విమానయాన సంస్థలతో కలిసి పనిచేస్తుందని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు. నిన్న సాయంత్రం ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ విమానంలో హైడ్రాలిక్ సమస్య కారణంగా అది తమిళనాడులోని తిరుచ్చి విమానశ్రాయంలో అత్యవసరంగా దిగిన సంగతి తెలిసిందే. **NSD**

**TN TRAIN COLLISION :** దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ లో గుమ్మిడిపూండి సమీపంలో కవరపెట్టాయ్ వద్ద నిలిపి ఉంచిన గూడ్స్ రైలును మైసూర్-దర్భంగా ఎక్స్ ప్రెస్ రైలు గుద్దుకుని పట్టాలు తప్పింది. దీంతో 12 నుంచి 13 బోగీలు పట్టాలు తప్పాయి. ఎవరైనా చనిపోయింది, లేనిది వెంటనే తెలియరాలేదు. గాయపడ్డ కొందరిని ఆస్పత్రిలో చేర్పించారు. చెన్నై సమీపంలోని పోన్నేరి దాటిన తర్వాత రైలు పెద్ద కుదుపుకు లోనై లూప్ లైన్ లోని మార్గంపై దూసుకెళ్లి గూడ్స్ రైలును గుద్దుకుందని దక్షిణ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. జాతీయ విపత్తు నిర్వహణ స్పందన దళం సైనికులు సహాయ రక్షణ పనులు చేపట్టారు. బాధితుల సమాచారం కోసం 044-25354151, మరొక నెంబర్ 044-24354995కు గానీ, సమస్తీపూర్లోని నెంబర్ 06274-81029188 మొదలైన నెంబర్లకు ఫోన్ చేయవచ్చు. **NSD**

**RBI – PSPs**: బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలతో సహా చెల్లింపుల సేవలు అందించే అన్ని సంస్థలు తమ డిజిటల్ పేమెంట్ పద్ధతి దివ్యాంగులకు మరింత తేలికగా పని చేసేలా సవరించాలని రిజర్వు బ్యాంకు కోరింది. ఈ సమీక్ష ఆధారంగా pos యంత్రాలతో సహా అన్ని చెల్లింపు ఉపకరణాల్లో అవసరమైన మార్పులు చేయాలనీ RBI ఒక ప్రకటనలో తెలియచేసింది. **NSD**

**DUSSEHRA:** The festival of Vijayadashmi or Dussehra is being celebrated across the country today. The festival is celebrated to remember Lord Ram's victory over Ravana, marking the triumph of good over evil. The day also marks the culmination of Navratri and Durga Puja. President Droupadi Murmu has greeted people on the occasion of Vijayadashami. In her message, the President said, the festival marks the victory of justice over injustice. She added that many inspiring stories of dignity, commitment to duty, purity of conduct, humility and courageous struggle for justice are associated with this festival. The President also expressed hope that this festival of faith and zeal will bring success, prosperity and happiness for all. Former Indian Space Reasearch Organisation (ISRO) Chief K. Radhakrishnan will be the chief guest at the Rashtriya Swayamsevak Sangh's 'Vijayadashami' celebrations at Reshimbagh Ground in Nagpur, Maharashtra this morning. RSS chief Dr. Mohan Bhagwat will address the annual function. The RSS chief will also perform Shastra Pooja' on the occasion.Information and Broadcasting Minister Ashwini Vaishnaw and Union Minister for Road Transport and Highways Nitin Gadkari along with other dignitaries will also be present at the event. Swayamsevaks from across the country will be attending the celebrations in Nagpur. RSS Members will also conduct a route march on the occasion.

**DHAMMA CHAKRA DAY-NAGPUR :** Thousands of people from across the country and abroad, have converged in Nagpur to participate in the 68th Dhamma Chakra Pravartan day celebrations at Deekshabhoomi today. Dhammachakra Pravartan Day is being celebrated each year to mark the historic conversion to Buddhism by Dr. Ambedkar with lakhs of his followers on occasion of Vijayadashami back in October 1956 at Deekshabhoomi in Nagpur. The central dome of Deekshabhoomi stupa is decked up with lights and Panchsheel flags to welcome followers in Nagpur who will be paying homage to the central memorial of Dr.Babasaheb Ambedkar in Deekshabhoomi . The main function organized by the Dr. Babasaheb Ambedkar Memorial Committee, at Deekshabhoomi. will be held this evening. The chief guests of this function will be Bhante A.A.B.

Gyaneshwar, President of the Bhikkhu Sangha from Kushinagar, Uttar Pradesh, and Akash Lama, National General Secretary of the All-India Buddhist Forum, West Bengal. The stalls of Books, idols and social organisations are installed in Deekshabhhomi premises . The district and municipal administration have made elaborate arrangements for followers coming from across the country while the railway department is plying special trains for easy commuting of followers to Nagpur station. Minister for Information and Broadcasting Ashwini Vaishnaw will also visit Deekshabhoomi this afternoon.

**DGCA-AIR INDIA :** Aviation regulator, the Directorate General of Civil Aviation (DGCA) has been instructed to conduct a thorough examination of the Air India Express plane that suffered a hydraulic failure while operating from Trichy to Sharjah yesterday. The DGCA will conduct probe to ascertain the exact cause of glitch. In a statement, Civil Aviation Minister Ram Mohan Naidu Kinjarapu said, passenger safety is government's top priority and will continue to work closely with all airlines and aviation authorities to ensure the highest standards of safety and comfort in the skies. Last evening, an Air India Express flight made an emergency landing at Tiruchirappalli airport in Tamil Nadu following a reported hydraulic failure. The crew followed all safety protocols, ensuring the well-being of every passenger during the emergency.

**TIRUCHI- INDIA EXPRESS FLIGHT :** Passengers of an Air India Express flight had a narrow escape today, when the aeroplane developed a technical snag with its landing gear soon after getting airborne. The flight was going from Tiruchi to Sharjah with 154 passengers and crew. An emergency appeal was sent to the Tiruchi airport so that the aircraft could land. After two hours of flying and exhausting most of the fuel, the flight landed at the airport safely. Firefighters and ambulances were kept ready for any emergency situation.

**FEBI-PIYUSH GOYAL :** Commerce and Industry Minister Piyush Goyal has said that India-Europe trade can grow exponentially with mutual understanding and cooperation. Speaking at the launch of the Federation of European Business in India in New Delhi yesterday, the Minister said, the world cannot work on the principle of retaliation but has to find solutions through mutual cooperation. He also said, the European Union's policies and actions like rules related to deforestation, Carbon Border Adjustment Mechanism have impacted the Indian Industry. Speaking about the Free Trade Agreement negotiations with the European Union, the Minister highlighted that European countries are attracted to India for its vibrant democracy, rule of law, demographic dividend and decisive leadership which assures stability and growth.

**RAJNATH - ARMY COMMANDERS CONFERENCE :** Defence Minister Rajnath Singh has commended the Army for the high standards of operational preparedness and capabilities. He was virtually addressing the second Army Commanders' Conference in Gangtok, Sikkim. He said, issues related to defence diplomacy, indigenisation, information warfare, defence infrastructure and force modernisation should always be contemplated in such a forum. Mr Singh added, war preparedness should be a continuous phenomenon. Later in the afternoon, the Defence Minister virtually inaugurated the Prerna Sthal, a memorial dedicated to the 22 brave soldiers who tragically lost their lives during the Glacial Lake Outburst Flood in October last.

**DIGITAL AGRI CONFERENCE :** The India Digital Agri Conference 2024 was organized in New Delhi today to explore the transformative potential of digital agriculture. Speaking on the occasion Agriculture and Farmers' welfare Secretary Dr. Devesh Chaturvedi emphasised the relevance of the digital mission in leveraging technology and data-driven solutions to modernize Indian agriculture. He also stressed on the pivotal role of digital agriculture in transforming the agricultural landscape of the country. The Agriculture Ministry said that the conference aimed to foster knowledge exchange,

showcase cutting-edge innovations and encourage cross-sector collaboration. It also said that by bringing together policymakers, industry experts, entrepreneurs, academicians, researchers and farmers the conference paved the way to shape the future of agriculture in the digital era.

**J&K-GOVT FORMATION :** In J&K, Omar Abdulla of National Conference today staked claim to form the government and handed over the letters of support from Congress, CPIM, AAP and Independents to the Lieutenant Governor Manoj Sinha. Later, speaking to the media, he said that he has requested the Lieutenant Governor to fix a date for the swearing-in ceremony so that the government can be formed in Jammu and Kashmir.

**PM EAST ASIA SUMMIT:** India and Lao PDR today signed six MoUs and agreements in the fields including defence cooperation, customs, audio-visual, and preservation of heritage. India has also decided to provide one million US dollar financial assistance to a project to improve nutrition security in Laos with food fortification through the India-UN Development Partnership Fund. The MoUs were exchanged in the presence of Prime Minister Narendra Modi and his Lao PDR counterpart Sonexay Siphandone in Vientiane, Lao PDR. On the second day of his visit to Laos, Prime Minister Narendra Modi met President of Lao PDR Thongloun Sisoulith in Vientiane. The Prime Minister congratulated President Sisoulith for successfully hosting the ASEAN Summit and the East Asia Summit. During the meeting, the two leaders discussed bilateral ties and reaffirmed their commitment to further strengthen the close partnership. President Sisoulith thanked Mr. Modi for India’s humanitarian assistance to Lao PDR in the wake of floods caused by Typhoon Yagi. Prime Minister Narendra Modi also held bilateral talks with Prime Minister of Lao PDR Sonexay Siphandone in Vientiane. The two leaders discussed various areas of bilateral cooperation such as development partnership, capacity building, disaster management, renewable energy, heritage restoration, economic ties, defence collaboration, and people-to-people ties. Lao PDR Prime Minister Siphandone thanked Mr. Modi for India’s flood relief assistance provided to Lao PDR in the aftermath of Typhoon Yagi. Earlier, speaking at the 19th East Asia Summit in Vientiane, Lao PDR, Prime Minister Narendra Modi has stressed that a free, open, inclusive, prosperous and rules-based Indo-Pacific is vital for the peace and progress of the entire region. He said, peace, security and stability of the South China Sea is in the interest of the entire Indo-Pacific region.